www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం
7 మే 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08



## కాంగ్రెస్‌కు
# ప్రజలే బుద్ధి చెబుతారు

- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాంలి
- డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి

**చేవెళ్ల మే 06 (నినాదం న్యూస్):-** పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చెవెళ్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారానికి ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అన్నారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు మద్దతుగా చేవెళ్ల మండలం న్యాలట, దుద్దాగు తలారం, గుండాల గ్రామాలలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకే ఓటేసి బీసీ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఎంపీ సీట్లు గెలవడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాలం తెచ్చిన కరువు కాదని ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ ప్రజలు విసిగిపోయారు అన్నారు. 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి ఖాయమన్నారు. గ్రామాలలో టిఆర్ఎస్ ప్రచార నిర్వహిస్తుంటే ప్రజలు ప్రభుత్వం వచ్చి ఇన్ని రోజులైనా ఎటువంటి లబ్ధి పొందలేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడే పాలన అద్భుతంగా ఉందని ప్రజలు మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారు అన్నారు. బలహీన వర్గాల నుంచి వచ్చిన కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ బిజెపి రెండు ఒకటేనని వాటి వల్ల రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదన్నారు. కాసాని గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ నర్సింలు, మాజీ సర్పంచ్లు సురేందర్, అంజన్ గౌడ్, వెంకటయ్య, మల్ రెడ్డి, రాజు, కసిరే వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, మద్దెల చింటూ, శివకుమార్ చారి, దండు సత్యం, శేరి రాజు, గిరిధర్ రెడ్డి, శేఖర్, ఉరడి నరసింహులు, యూత్ బిఆర్ఎస్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, ఏఎంసి మాజీ డైరెక్టర్ వెంకటేష్, మహేష్, నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సునుగంటి మహేందర్, తెలుగు శ్రీనివాస్, చాకలి రవీందర్, ప్రవీణ్, వెంకటేష్, శివ, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, రాజు, అబ్దుల్ గని, ముఖరం రాజు, వెంకటేష్, మల్లేష్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# కరీంనగర్ పార్లమెంటులో గెలిచేది బిజెపినే

- కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్

**భీమదేవరపల్లి మే 6 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని శ్రీ గార్డెన్లో బూత్ లెవెల్ ఏజెంట్ల నియోజకవర్గ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం రోజు నిర్వహించగా ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను,కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటికీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో వార్ వన్ సైడ్ గానే ఉంది అని అన్నారు. రెండో స్థానం కొరకే బిఆర్ఎస్ కాంగ్రెస్లో పోటీ పడుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో పని చేస్తే ఎంపీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బిజెపి గెలవడం ఖాయమన్నారు. నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి ప్రవేశపెట్టిన పథకాలు చూసి కరీంనగర్లోనే కాక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10 నుండి 12 సీట్లు బిజెపి గెలుచుకుంటుందని అన్నారు. బిజెపి ఎక్కువ సీట్లు గెలుస్తుందని తెలియడంతోనే బిజెపిని అప్రతిష్ట పాలు చేసేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పూనుకున్నారని వీడియో మార్ఫింగ్ చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు ప్రజలు పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్టుగా భావిస్తున్నారని ఈసారి ఆ తప్పు చేయబోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు 2500 రూపాయలు కౌలు రైతులకు 15000 ఫీజు రియంబర్స్మెంట్ మొదలగునవి అమలు చేయడం లేదని అన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని బిజెపి పార్టీ ఎక్కడ అనలేదని దీనిపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగాన్ని అనేకసార్లు సవరించడం జరిగిందన్నారు. అంబేద్కర్ను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని నాటి రాజ్యాంగ సభలోకి అంబేద్కర్ను రానీయకుండా ఓడించిన పార్టీ అని అన్నారు. అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి అని అన్నారు. కేంద్ర క్యాబినెట్లో 27 మంది బీసీలను 12 మంది ఎస్సీలను ఎనిమిది మంది ఎస్టీలకు కేంద్రమంత్రి హోదా ఇచ్చి గౌరవించిన పార్టీ బిజెపి అని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్లు గెలవబోతున్నామని తర్వాత రాజ్యాంగాన్ని మరియు రిజర్వేషన్లు ను మరింత పటిష్టంగా అమలు చేస్తామని అన్నారు నియోజకవర్గంలో 12 వేల కోట్ల తో అభివృద్ధి చేశామని అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా నాయకుడు మాచర్ల కుమారస్వామి, భీమదేవరపల్లి బిజెపి అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్,నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ కుటుంబాన్ని విమర్శించే అర్హత నడ్డాకు లేదు

- ఎన్నోసార్లు ప్రధానమంత్రి పదవి అవకాశం వచ్చినా పార్టీకి సేవలందించిన ఘనత సోనియాగాంధీ దే
- పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలి
- పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు



**సుల్తానాబాద్, మే 6 (నినాదం న్యూస్):** రాహుల్ గాంధీ కుటుంబాన్ని విమర్శించే హక్కు నడ్డాకు లేదని,ఎన్నోసార్లు ప్రధానమంత్రి పదవి అవకాశం వచ్చిన కాంగ్రెస్ పార్టీకి సేవలకు అంకితమైన కుటుంబం అని, పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రజలను అభ్యర్థించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండల కేంద్రంలో కార్నర్ కారణం మీటింగ్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధ్యక్షతన నిర్వహించారు. పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ హాజరైనారు. ఎంపీ అభ్యర్థి గడ్డం కృష్ణవంశీ బలపరుస్తూ ఎన్నికల ప్రచారంలో భాగంగా సుల్తానా బాద్ మండల కేంద్రం లో కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ మే 13 న జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీ కృష్ణ ని భారీ మెజారిటీతో గెలిపించాలని పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కోరారు. అనంతరం రాహుల్ గాంధీ కుటుంబాన్ని విమర్శించే హక్కు నడ్డాకు లేదని, సోనియాగాంధీకి ప్రధానమంత్రి పదవి అవకాశం -మిగతా 2లో

# మహిళలు, పిల్లలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 6(నినాదం న్యూస్):**
జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఓపెన్ ఇంటర్ పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులకు సోమవారం షీ టీం పోలీసులు విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు ఏఎస్ఐ శ్రీదేవీ మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలను, అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసిన, ప్రేమ పేరుతో వేధించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో




మహిళలు, చిన్నపిల్లల పై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని ఉద్దేశంతో షి టీమ్ పోలీసులు పని చేస్తున్నారని తెలిపారు. మహిళల రక్షణ కొరకు షీ టీమ్స్ పోలీసులను సంప్రదించాలని, ఎవరైనా వేధింపులకు గురైతే జిల్లా షీ టీం నెంబర్ 8712670398 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచి వేధింపులకు గురి చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు బాలరాజు సమీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ కుటుంబాన్ని విమర్శించే అర్హత నడ్డాకు లేదు

**మొదటి పేజీ తరువాయి....**వచ్చిన తాను కాంగ్రెస్ పార్టీ సేవలకు అంకిత మయ్యారని పేర్కొన్నారు. మోడీ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో విఫలమ య్యారని, దేశ సంపదను ఇతర దేశాలకు పంపిస్తూ లూటీ చేస్తున్నాడని అన్నారు. జన్ దన్ ఖాతాలో 15 లక్షలు వేస్తానని మాయమాటలు చెప్పి ప్రధానమంత్రి అయ్యారని, నేటి వరకు అమలు కాలేదు అని విమర్శించారు. యువ నాయకుడు గడ్డం కృష్ణవంశీ నైపుణ్యత కలిగిన వ్యక్తి అని యువతకు ఉపాధి కల్పించ డంలో ముందు న్నాడని అన్నారు. అలాగే వెంకటస్వామి మనవడు, వివేక్ కుమారుడు గడ్డం వంశి అని, వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేశారన్నారు. అంతకు ముందు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ సుల్తానా బాద్ మండలంలోని ప్రభుత్వ కార్యాల యాలను పెద్దపల్లి తరలించిన వాటిని తిరిగి తీసుకురావడమే లక్ష్యమని, సుల్తానాబాద్ పట్టణాన్ని అద్దంలో తీర్చిదిద్దడమే ధ్యేయమని, మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో అభివృద్ధి చేసి తీరుతానని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జెడ్పిటిసి మీనుపాల స్వరూప ప్రకాష్ రావు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు పన్నాల రాములు, మండల అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షుడు అబ్బాయి గౌడ్, సాయిరి మహేందర్, కౌన్సిలర్లు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు తోపాటు అధిక సంఖ్యలో మహిళ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

**సుగ్లాంపల్లి గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి....**
సుల్తానాబాద్ మున్సిపాలిటీ నుండి సుగ్లాంపల్లి గ్రామపంచాయతీ వేరు చేయాలని ఫ్లెక్సీలు వెలిశాయి. శ్రీరా ములపల్లి సుగ్లాంపల్లి గ్రామ ప్రజలు ఫ్లెక్సీలు పట్టుకొని నినాదాలు చేశారు.

# పురుగుల మందు తాగి తండ్రి కూతురు ఆత్మహత్యాయత్నం

**పరకాల మే 6 (నినాదం న్యూస్) :** నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామంలో గాజ కుమారస్వామి వయస్సు 46 చిన్న కూతురు శ్రీవిద్య వయస్సు 19 ఇటీవల ఇంటర్ ద్వితీయ పరీక్ష ఫలితాలు రావడంతో ఆనాటి నుండి నేటి వరకు తండ్రీ చిన్న కూతురు మధ్య గొడవ మొదలైంది. గొడవలో భాగంగా సోమవారం చిన్న కూతురు శ్రీవిద్య పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా. వెంటనే పరకాల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. కూతురు పురుగుల మందు తాగడాన్ని చూసిన తండ్రి జీర్ణించుకోలేక తండ్రి వెంటనే పురుగుల మందు షాపులో కొనుక్కొని కౌకొండ గుట్టల్లో సమ్మక్క



సారలమ్మ జాతర పరిసర ప్రాంతాల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం జరిగింది. తండ్రీ చిన్న కూతురు మధ్య గొడవ ఇద్దరి ప్రాణాల మీదికి తెచ్చిందని గ్రామస్తులు శోకసముద్రంలో మునిగి పోయారు. గ్రామస్తుల వివరాల ప్రకారం సోమవారం ఉదయం తండ్రీ కూతురు మధ్య గొడవ జరగడంతో కూతురు పురుగుల మందు తాగడంతో చూసిన తండ్రి వెంటనే పురుగుల మందు కొనుక్కొని పోయి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం జరిగిందని గ్రామస్తులు తెలియజేశారు. మృతుడు కుమారస్వామికి భార్య రమ ఇద్దరు కూతుర్లు పెద్ద కూతురికి గ్రామంలోనే వివాహం చేయడం జరిగింది.. మృతుడి కుటుంబ సభ్యులు దామెర పోలీస్ స్టేషన్ లో పిటిషన్ దాఖలు చేసుకోగా ఎస్సై అశోక్ దర్యాప్తు చేపట్టడం జరిగింది.. పోస్టుమార్టం నిమిత్తం గాజ కుమార స్వామి మృతదేహాన్ని పరకాల సివిల్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు.

# వైద్యుల నిర్లక్ష్యానికి నిండు బాలింత మృతి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 6 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక బెల్లంపల్లి చౌరస్తా నందిని నర్సింగ్ హోంలో బెల్లంపల్లి పట్టణానికి వెంకటేష్,రవళి దంపతులు ప్రసవం నిమిత్తం నందిని నర్సింగ్ హోం కు సోమవారం ఉదయం 7గంటల ప్రాంతంలో నందిని ఆసుపత్రికి వచ్చారు. సాధారణ ప్రసవం చేద్దామని వారి కుటుంబానికి మోసపూరిత మాటలు చెప్పి 11గంటల సమయం వరకు వేచి చూద్దామని చెప్పి,నందిని వైద్యురాలు,ఆసుపత్రి సిబ్బంది ఉమ్మనీరు బయటికి పోతుందని చెప్పి రవళి కి సిజేరియన్ చేయాలని ఆమే భర్త వాంగ్మూలం కావాలని వారితో 12వేల రూపాయలు కట్టించుకున్నారు. కొద్ది సమయం తర్వాత రవళి మగ బిడ్డకు జన్మనిచ్చింది,బాబు పరిస్థితి సైతం విషమంగా ఉందని పిల్లల వైద్యం వైద్యనిపుణులు తెలిపారని బంధువులు చెప్పారు. రక్తస్రావం ఎక్కువ అవుతుందని తెలిపి అర్జెంటుగా వేరే ఆసుపత్రికి పంపించాలని ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలు లేవని చెప్పి మెడిలైఫ్ ఆసుపత్రి వైద్యులకు ఫోన్ ద్వారా రవళి పరిస్థితి వివరించాలని వారు పంపించమని ఆమె ఆరోగ్య పరిస్థితి బాగవుతుందని చెప్పి కుటుంబ సభ్యులకు నందిని వైద్యురాలు తెలిపింది. అంబులెన్స్ ద్వారా ఆమె ఒక ఆక్సిజన్ అమర్చి మెడిలైఫ్ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం నందిని వైద్యురాలు పంపించింది. 12గంటల ప్రాంతంలో మెడిలైఫ్ ఆసుపత్రి వైద్యులు రవళి కి పరీక్షలు చేసి ఆమెకు బాగవుతుందని నమ్మబలికి బంధువులను నమ్మించి వారి వద్ద నుండి వేల రూపాయలు ఫీజులు కట్టించుకుని రవళి కి రక్తస్రావం అధికమవుతుందని రక్తం ఎక్కిస్తే సరిపోతుందని వైద్యులు తెలిపారని బంధువులు చెప్పారు. దాదాపుగా 4గంటలకు రవళి చనిపోయినట్టు వైద్యులు ప్రకటించారని బంధువులు తెలిపారు.

# ఈసారి బిజెపికి చార్ సౌ పార్ లక్ష్యంగా పని చేయాలి


## -బిజెపి జాతీయ వ్యవహారాల ఇంచార్జి బి.ఎల్.సంతోష్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 6(నినాదం న్యూస్):**
ఈ సారి బిజెపి కి లోక్ సభ ఎన్నికల్లో నాలుగు వందలకు పైగా సీట్లు దక్కేలా ప్రతి కార్యకర్త పని చేయాలని బిజెపి జాతీయ వ్యవహారాల ఇంచార్జి, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్.సంతోష్ పిలుపు నిచ్చారు. సోమవారం నారాయణపేట లో జిల్లాస్థాయి బూత్ అధ్యక్షులు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. రాష్ట్రంలో బిజెపి కాంగ్రెస్ పార్టీ ల మధ్య పోటీ నెలకొందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నిలుపుకో లేదన్నారు. పైగా ప్రజల దృష్టి మళ్లించేందుకు రిజర్వేషన్లపై రాద్ధాంతం చేస్తున్నాదని మండిపడ్డారు. దీనిని కార్యకర్తలు ధీటుగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బిజెపికి మంచి వాతావరణం ఉందని దానిని అందిపుచ్చుకుని రాష్ట్రంలో అత్యధిక ఎంపి సీట్లు గెలుచుకోవడం ఈ సారి చార్ సౌ పార్ బిజెపి లక్ష్యం నెరవేర్చాలని అన్నారు. వారం రోజులు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి, సత్య యాదవ్ ,నాయకులు ప్రదీప్ కుమార్ గౌడ్,శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, సత్య రఘుపాల్ రెడ్డి,రఘు రామయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 6(నినాదం న్యూస్):**
ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కేటాయించిన పి. ఒ లు సహాయ పి ఓ, ఓ. పి. ఓ లకు ఎన్నికల నిర్వ హణ, ఈ .వి.యం ల పై నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కో తరగతి గదిలో కొంత మంది పి. ఒ, సహాయ ఏ.పి. ఒ, ఓ. పి. ఓ లకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజున పాటించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. అందరూ ఫారం 12ఏ ఇవ్వాలన్నారు. 17సి పై బి. యల్.ఏ సంతకం తీసుకోవాలన్నారు. డబుల్ చెక్ చేసుకోవాలని,రెండు బ్యాలెట్ లు ఉన్నాయని తెలిపారు. హ్యాండ్ బుక్ చదుకోవాలి, మరియు మాక్ పోల్ నిర్వహించాలన్నారు. 13 న ఉదయం 7నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ ఉంటుందన్నారు. ఈ.వి.యం ల నిర్వహణ లో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదని తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు వస్తె సెక్టోరియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు.

# నల్గొండ పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి

## - బుర్రి శ్రీరాములు

**మునగాల, మే 6 (నినాదం న్యూస్):**
దేశంలో జరుగుతున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమి బలపర్చిన నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ మునగాల మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో గల సుందరయ్య భవనంలో ఏర్పాటుచేసిన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం అధిక ధరలు పెంచి ప్రజలకు అందకుండా చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పిందని, మోడీ ప్రభుత్వం నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉండి ఏ ఒక్క కుటుంబానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. బిజెపి మనువాద సిద్ధాంతంతో పాలించాలని కుట్ర చేస్తుందని... మరోసారి బిజెపి అధికారంలోకొస్తే భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడుతుందని, అందువల్ల జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మతతత్వ పార్టీ బిజెపిని ఓడించి ఇండియా కూటమి బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుచ్చి పాపయ్య, ఎలక నరేందర్ రెడ్డి, సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి దేశిరెడ్డి జ్యోతి,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి




**అల్వాల్, ఏప్రిల్6 (నినాదం న్యూస్)** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. 134 డివిజన్133 డివిజన్ ముఖ్య నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని. బస్తి స్థాయిలో ప్రచారని ముమ్మలన చేయాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. మచ్చ బొల్లారం లోని బూతు లెవల్ కార్యకర్తలకు ఓటర్లను ఆకర్షించే విధంగా ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆకట్టుకునే విధంగా కృషి చేయాలి అన్నారు. కేవలం ఐదు రోజు ఉన్నందున బేధాభిప్రాయాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకొనుటకు కార్యకర్తలకు కృషి చేయాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాత ఇంటిలో సమావేశమై నిర్వహించారు. ప్రతి ఓటరును కలవాలని చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కార్యరూపం దాల్చాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ , కొండల్ రెడ్డి, నల్ల బలవంత్ రెడ్డి, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు,సి ఎల్ యాదగిరి, ఎస్ కే అప్సర్ ,మచ్చ బొల్లారం డివిజన్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, పుట్నాల కృష్ణ, శ్రీశైలం యాదవ్ ,ఉదయ్, సూర్యకిరణ్, దేవేందర్, లావణ్య, రమాదేవి, శకుంతల నాయుడు కవిత, జ్యోతి యాదవ్, కామేశ్వరి,

# అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**-వారికి ప్రజలే తగిన బుద్ధి చెపుతారు**

**-రాష్ట్రంలో మళ్లీ కేసిఆర్ హవా మొదలైంది**

**-కేసముద్రం ప్రచారం లో మాజీ ఎం ఎల్ ఏ శంకర్ నాయక్**



**కేసముద్రం మే 6 (నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ 6. గ్యారంటీ ఇచ్చి వాటిని 100 రోజుల్లో అమలు చేసి తీరుతామని ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిందని మాజీ శాసనసభ్యుడు బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచార నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత తరపున మాజీ శాసనసభ్యులు భానోత్ శంకర్ నాయక్ మరియు మండల పరిధిలోని బిఆర్ఎస్ శ్రేణులు కేసముద్రం పట్టణం లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి నయవంచన చేసి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటికి ఏ ఒక్క గ్యారెంటీ పథకం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. తెలంగాణలో కెసిఆర్ నాయకత్వంలో గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో రైతులు, అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందంచి మంచి పరిపాలన కొనసాగిందని అన్నారు. నేటికీ రైతులకు రైతుబంధు,అందక కరెంటు, మంచినీళ్లు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ వాళ్ళు ప్రజలను ఓట్లు అడుగుతున్నారని అన్నారు. కెసిఆర్ దిగిపోగానే తెలంగాణ ఈ 4 నెలల్లో మళ్లీ 15 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిందని, ప్రజలు మంచినీళ్లకు కరెంటుకు రోడ్లు ఎక్కె పరిస్థితులు వచ్చాయని, కెసిఆర్ అధికారంలో ఉండగా ఏ ఒక్క ఆడబిడ్డ మంచి నీటి కొరకు బిందెలు తీసుకుని రోడ్డు ఎక్కిన సందర్భం ఈపదేళ్లలో ఎక్కడ లేదని అన్నారు, కానీ కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే జనాలు మంచినీటికి అవస్థలు పడుతున్నారని అనేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాన్ని గ్రహించి ఎన్నికల్లో తెలంగాణకు శ్రీరామ రక్ష అయిన బిఆర్ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీని అడుగు తుంటే బూతులతో సమాధానాలు, దేవుళ్లపై ప్రమాణాలు తప్ప ఈ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ మార్కెట్ చైర్మన్ పర్సన్ నీలం సువాసిని దుర్గేష్, మండల అధ్యక్షుడు డాక్టర్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు వీరు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఇంటికన్నె నాయకులు గణపురం రమేష్ మాజీ వార్డు సభ్యులు తరాల వెంకన్న, నర్సింగం వెంకటేశ్వర్లు, లలిత మాజీ మండల అధ్యక్షుడు గుంజ పొడుగు కొమ్మాలు, మిట్ట గడుపుల మహేందర్, అశోక్, జీకే, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భీమా నాయక్, యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

# కొండ విశ్వేశ్వర్ రెడ్డి భారీ గెలుపే లక్ష్యం



**చేవెళ్ల మే 06. (నినాదంన్యూస్ ):**
కొండ విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ బిజెపి నాయకులు చేవెళ్లలో వివిధ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి పాల్గొని మోడీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి భారీ మెజార్టీ అందించాలన్నారు. దేశ రక్షణకు బిజెపి పార్టీ కట్టుబడి ఉందన్నారు. మోడీ సంక్షేమ పథకాలు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపిస్తాయన్నారు. చేవెళ్ల ప్రజలంతా కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కోరుకుంటున్నారని కొండ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల పని అయిపోయింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలను మరిచిందన్నారు. కొండను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువనేత వైభవ్ రెడ్డి, శ్రీనివాస్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు నితీష్ రెడ్డి, మైపాల్ రెడ్డి, బీజేవైఎం పట్టణాధ్యక్షుడు శేఖర్ రెడ్డి, ప్రకాష్, జై సింహారెడ్డి, దామోదర్, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు గ్రామంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రత్నం



**చేవెళ్ల మే 06(నినాదం న్యూస్):-**
చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో నూతన బిజెపి కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆలూరు గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు ఎండి వహీద్ ఎండి ఇర్ఫాన్ బిజెపి పార్టీలో చెరగా, వారికి బిజెపి పార్టీ కండువా కప్పు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో కూడా బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ కుమ్మరి కృష్ణ, బిజెపి గ్రామ నాయకులు తీగ మల్లారెడ్డి, సుదర్శన్,కొండకళ్ళ ఆంజనేయులు, కౌలంపేట్ శేఖర్ గౌడ్, సారా వెంకటేష్, కొండకళ్ళ కృష్ణ, కొండకళ్ళ రాములు, కే. కృష్ణ , భాస్కర్ , శ్రీను, మాణిక్యం, రాములు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

## -మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వరరావు

**కేసముద్రం మే 6 (నినాదం న్యూస్):**
కేసముద్రం పట్టణ పరిధిలోని కిష్టపురం లో డిసిసి అధ్యక్షులు జాన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు కేసముద్రం పట్టణ అధ్యక్షుడు రావుల మురళి ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా గడప గడపకు ప్రచరం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు,ప్రతి ఒక్కరూ పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుకు అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన కడ్తాల్ పోలీసులు

**-అక్రమ సంబంధంతోనే భర్త హత్య**
**-కేసును చేదించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ శంషాబాద్ పోలీసులు**
**-భర్తను అడ్డు తొలగించేందుకు ప్రియుడి సహకారంతో హత్య**
**ముద్దాయిలను అరెస్ట్ రిమాండ్ కు తరలింపు**
**-బోలెరో వెహికల్, 3 మొబైల్స్, వీల్ రాడ్, కిండ్లీ వాటర్ బాటిల్ స్వాధీనం**
**-వివరాలు వెల్లడించిన శంషాబాద్ డిసిపి**



**మహేశ్వరం, మే 6 (నినాదం న్యూస్):** అక్రమ సంబందం పెట్టుకొని భర్తను అడ్డు తొలగించుకోవాలనే నెపంతో తన ప్రియుడు యాదగిరితో కలసి హత్య చేసిన కేసును కడ్తాల్ పోలీసులు చేదించారు.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం..మృతుడి కుటుంబీకులు రఘు నందన్ ఫిర్యాదు చేశారు.కడ్తాల్ సమీపంలోని మక్తమాదారం బటర్ఫై వెంచర్ లో గుర్తు పట్టని విధంగా ఉన్న మృతుడి ఆచూకీ కేసును ఛేదించిన పోలీసులు....కదారి యాదగిరి సంవత్సరం క్రితం వేస్టేజ్ వ్యాపారంతో రవీందర్ అతని భార్యను పరిచయం ఏర్పడింది.కొన్నాళ్లకు రవీందర్ భార్య తాండ్ర గీత యాదగిరి మద్య అక్రమ సంబంధానికి దారి తీసింది.దీంతో ఎలాగైనా తన భర్త అయినా తాండ్ర రవీందర్ ను అంతమొందించాలని భార్య ప్రియుడు యాదగిరి భావించారు. మోటార్ వెహికల్ పై వెళ్తున్న రవీందర్ ను మట్టు కల్పించేందుకు మీర్ పేట్ సమీపంలో బెలోనో వాహనంతో ఢీకొట్టాడు.కానీ అదృష్ట వశాత్తూ రవీందర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.మీర్పేట్ పోలీస్ స్టేషన్లో రవీందర్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేశారు.కేసు నమోదు అయిన అనంతరం మార్చ్ లోక్ అదాలత్ తో 11/03/2024 రాజీ పరిచారు. అంతటితో ఆగకుండా ఎలాగైనా రవీందర్ ను హత్య చేయాలని ఆలోచనతో భార్యా ఇచ్చే సమాచారంతో ముందుకు వెళ్లారు.సెక్యూరిటీ గార్డుగా రవీందర్ విధులు నిర్వహించే ప్రదేశం విశాల్ మార్ట్ వద్దకు యాదగిరి మారో వ్యక్తి అనిల్ కుమార్ ఇద్దరు కలిసి బెలోనో వాహనం లో కిడ్నాప్ చేశారు.రవీందర్ ను దారణంగా చిత్రహింసలకు గురిచేసి అతి కిరాతకంగా పెట్రోల్ పోసి బతికుండగానే నిప్పంటించారు.100 మీటర్ల వరకు నడుస్తూ అరుస్తూ మృతి చెందాడని నిర్ధారించారు.ముద్దాయిలు ఏ వన్, కదరీ యాదగిరి, ఎ 2 అనిల్ కుమార్, ఏ 3 గీతను అరెస్టు చేసి కటకటాలోకి నెట్టారు. వీరి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, కిడ్నీ వాటర్ బాటిల్, బెలోనో వాహనం స్వాధీనం చేసుకున్నారు.కేసును చేదించిన పోలీసులకు ఉన్నత అధికారులు అభినందించి రివార్డులను అందజేశారు.

# కాంగ్రెస్ పై కాకుండా బిఆర్ఎస్ పార్టీ మనుగడ ఆలోచించుకోండి



**భీమదేవరపల్లి మే 6 (నినాదం న్యూస్):** మాజీ మంత్రి సిద్దిపేట ఎంఎల్ఎ హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ అంతర్గత విషయాలను కాకుండా బిఆర్ఎస్ పార్టీ మనుగడపై సమీక్ష చేసుకోవాలని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊనకోయిల ప్రకాష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మండలంలో జరిగిన బిఆర్ఎస్ రోడ్లో కాంగ్రెస్ నాయకునికి ఇచ్చిన హామీ నెరవేర్చలేని వారు ఆరు గ్యారంటీలు ఎలా నెరవేరుస్తారని మాట్లాడిన హరీష్ రావు, మీ బిఆర్ఎస్ పార్టీపై దృష్టిపెడితే మంచిదన్నారు. వరంగల్లో ఓడిపోయే పార్టీలో తాము ఉండమని అభ్యర్థులు వెళ్లిపోయారని, కరీంనగర్ లో వినోద్ కుమార్ కనీసం డిపాజిట్ వచ్చే పరిస్థితి లేదన్నారు. గ్యారెంటీలు ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 5వందలకు గ్యాస్ పథకాలు అమలవుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు డబులెబెడ్ రూమ్ ఇండ్లు, దళితుల మూడెకరాల భూమి, రుణమాఫీ వంటివి అమలు చేసారా? అని ప్రశ్నించారు. గతంలో పేదల ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లే ఇప్పటికి ఉన్నాయని, ఎన్నికల తరువాత తెలంగాణలో బిఆర్ఎన్ మనుగడ ప్రశ్నర్థాకమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నాల మురళి, నేతులు మోహన్, పూర్ణచందర్, అంబాల రాజు, మణిదీవ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీకి బుద్ధి చెప్పండి



**కోదాడ,ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** బిఆర్ఎస్ నలగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించి, కారు గుర్తుపై ఓటు వేయాలని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ పట్టణంలో నిర్వహించిన రోడ్ షోలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ఎన్నికల ఇంచార్జ్ సత్తయ్య గౌడ్, తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అహంకారంతో విర్రవీగుతున్న కాంగ్రెస్ బుద్ధి చెప్పాలంటే కంచర్ల కృష్ణారెడ్డిని పార్లమెంటు పంపాలి. రేవంత్ సర్కారు ఒక్క జాబ్ నోటిఫికేషన్ అయినా వచ్చిందా? కోమటిరెడ్డి ఫ్యామిలీకి రెండు, జానారెడ్డికి ఫ్యామిలీకి రెండు ఉద్యోగాలు వచ్చాయి అని,అసలైన మార్పంటే ఏంటో చూపించి కేసీఆర్కు అండగా నిలబడాలన్నారు. గ్యారంటీలు అమలు చేయడం చేతకాక తిట్లు, దేవుడిపై ఒట్లు. ఒకర్నొకరు తిట్టుకుంటూ బీఆర్ఎస్ పార్టీని నిందిస్తున్నారని కాంగ్రెస్ ఓట్లు అడిగేముందు ఎన్నికల హామీల గురించి మాట్లాడాలి అన్నారు.రైతుబంధు రాలేదని ఓ రైతు వ్యవసాయ మంత్రి తుమ్మలను అడిగితే నాకే పడలేదు అని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ ఎన్ని కష్టాలున్నా రైతుబంధు ఆపలేదు. కేసీఆర్ విపక్ష నాయకుడిగా హామీల అమలుపై ప్రశ్నిస్తే నీ చెడ్డి ఊడదీస్తా, పేగులు మెడలో వేసుకుంటా అంటున్నడు ,ముఖ్యమంత్రి హోదాలో ఉన్న సీఎం మాట్లాడం సరికాదన్నారు.కేంద్రంలో మనం చక్రం తిప్పాలన్నా, కాంగ్రెస్ మెడలు వంచాలన్నా కారు గుర్తుకు ఓటేయాలి.సీనియర్ నాయకులు పంకజ్ యాదవ్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేగడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



**అల్వాల్, మే 6 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం 135 డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గడపగడప తిరుగుతూ రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా కార్యకర్తలతో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, శ్రీనివాస్, సత్యనారాయణ, విజయ శేఖర్, లక్ష్మీనారాయణ, దేవయ్య, లోకేష్, మురళి గౌడ్, సురేష్ కుమార్, వీరేష్, జెడి సదానంద, తాజుద్దీన్, ఆషారాణి, రమ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లక్ష్యంగా అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, మే6 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి రేగడి లక్ష్మారెడ్డి గెలిపి లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గం పార్లమెంట్ బి ఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలకు మరో ఐదు రోజులు రాలే మాత్రమే మిగిలి ఉన్నందున ఇంటింటికి వెళ్లి టిఆర్ఎస్ సంక్షేమ అభివృద్ధి పనులను గడపగడపకు వివరించాలని కోరారు. దొంగ హామీలతో కాంగ్రెస్ ప్రజలను ఏ విధంగా మోసం చేసిందో ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, హనుమంతు, యాదగిరి గౌడ్, మహేష్, మధు, శరణ్ గిరి, రాజేందర్, లింగారెడ్డి, మహిళా నాయకులు వీణ, సింధు, లక్ష్మి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

## పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో వంద కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



**పాలేరు మే 6(నినాదం న్యూస్):** నేలకొండపల్లి: మండలంలో బీఆర్ఎస్ కు వరుస దెబ్బలు తగులుతున్నాయి. ఆ పార్టీ విధానాలు, నాయకత్వం తీరు నచ్చక పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారు. సోమవారం రాజేశ్వరపురం నుంచి దండా పుల్లయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, నాచేపల్లి నుంచి బోయపాటి రాంబాబు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, కట్టు కాచారం నుంచి పలు కుటుంబాల వారు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి వారందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పాలన నచ్చి.. స్వచ్ఛందంగా అనేకమంది తరలివస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయమించారు. కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా శ్రమించి.. ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ లో చేరిన వారిలో..: మాజీ సొసైటీ చైర్మన్ పచ్చ తిరుపతయ్య, డైరెక్టర్ మందడి వెంకట రామారావు, మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, బాధ్యులు కొండలు, నాయకులు ఉన్నారు.

# విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ల అరిగోసలు



మంచిర్యాల్ టౌన్ మే 06( నినాదం న్యూస్ ): మంచిర్యాల్ జిల్లాలో సుమారుగా 452 మంది మాజీ విఆర్ఏలు జిల్లా కేంద్రాల్లోని వివిధ మండల తహసిల్దార్ కార్యాలయాల్లో వివిధ విధులు నిర్వహించేవారు. వీరికి సరైన పేస్కేల్ అనేది ఏ ప్రభుత్వం కూడా నిర్ణయించలేదు. వీరికి 10,500 మాత్రమే జీతం గా అందించేవారు. వీరి సేవలను ఇష్ట రాజ్యాంగ అధికారులు వినియోగించుకునేవారు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏల సేవలు వెలకట్టలేని అని ప్రగల్బాలు పలికి వారిని నమ్మించి మోసపూరిత మాటలు చెప్పి వీఆర్ఏల వ్యవస్థను 2023 అసెంబ్లీ ఎన్నికల నేపథ్యా నికి కొన్ని నెలలు ముందుగా వీఆర్ఏల వ్యవస్థను పూర్తిగా రద్దు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర పరిధిలో పనిచేసే వీఆర్ఏలందరిని వారి విద్యార్హతలను బట్టి వివిధ శాఖలలో భర్తీ చేశారు. కొంతమంది వీఆర్ఏలను వారి విద్య అర్హతను బట్టి రెవెన్యూ శాఖలోని ప్రమోషన్లు ఇచ్చి విధులు అప్పగిం చారు. వీఆర్ఏలను ముఖ్యంగా పురపాలక సంఘాలలో, ఇరిగేషన్, విద్యాశాఖ, మిషన్ భగీరథ, ఇతరత్రా శాఖలలో వీఆర్ఏలను బదిలీ చేశారు. వీరికి పేస్కేలుగా 19500 -65000 వేల రూపాయలుగా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం వీరిని బదిలీ చేసి దాదాపుగా తొమ్మిది నెలల కాలం నడుస్తున్న వీరికి సక్రమంగా జీతభత్యాలు అందించడం లేదు. కొన్ని జిల్లా ప్రాంతాలలో రెండు నెలలు జీతభత్యాలు మాత్రమే అందిం చారు.మిగతా 6 నెలల జీతం పెండింగ్లో ఉంచినట్టు సమా చారం. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏల వ్యవస్థను రద్దు పరచడంలో ఆయన స్వలాభం సైతం చూసు కొని వీఆర్ఏల వ్యవస్థను రద్దు పరిచినట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2020 సంవత్సరంలో ధరణి పోర్టల్ తెచ్చి రైతుల బాధలను విముక్తి పరిచినట్టు కెసిఆర్ గొప్పలు చెప్పుకున్నారు. కానీ ధరణి పోర్టల్‌తో రైతులు వివిధ సమస్యలు ఎదుర్కొని కష్టాల పాలవుతున్నారు. ఏ ప్రాంతంలో ఏ భూమి ఏసర్వేనెంబర్‌కు చెందిన విషయం స్థానికులైన వీఆర్ఏలకు పూర్తి సమాచారం తెలుస్తుంది. కానీ వీరిని ఇతర శాఖలకు బదిలీ చేయడం వలన ధరణి పోర్టల్‌లోని లోపాలను కప్పుపుచ్చుకునేందుకు వీఆర్ఏలపై ప్రేమ వలక బోసినట్టు వీరిని వేరే శాఖలకు బదిలీ చేశారు. ధరణి పోర్టల్లో అనేక లోపాలు తేటతెల్లమవుతున్నాయి. ఈ విషయాన్ని ముం దుగానే పసిగట్టిన కేసీఆర్ ఆయన ప్రభుత్వంలో వీఆర్ఏల వ్యవస్థను నామరూపాలు లేకుండా చేయాలని కంకణం కట్టు కొని వీఆర్ఏల వ్యవస్థను రద్దుపరిచాడు. కెసిఆర్ స్వార్థానికి చేసిన వీఆర్ఏల వ్యవస్థ రద్దు వలన వీరికి సరైన సమయంలో జీతభత్యాలు అందగా కుటుంబాన్ని పోషించే పరిస్థితి లేక కొంతమంది ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న నేపథ్యం సైతం ఉన్నాయి. కొంతమంది వీఆర్ఏలు కాలక్రమేనా ఆరో గ్య రీత్యా మరణిస్తే వారి వారసులకు ఉద్యోగాలు సైతం కల్పించే పాపనపోలేదు. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తా మని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అడపా దడపా చర్యలు చేసినట్టు ప్రకటనలు చేస్తున్నాయి తప్పితే సరైన చర్యలు తీసుకొని ఉద్యోగులు బాగోవులు చూసుకునే సమయం తీరిక కాంగ్రెస్ ప్రభుత్వానికి లేనట్టు తెలుస్తుంది. అధికారానికి రావడానికి అనేక అబద్ధాలు చెబుతున్న రాజకీయ పార్టీలు ఉద్యోగులను ప్రజలను నిత్యం మోసం చేస్తూనే ఉంటున్నాయి. ఇలాంటి రాజకీయ పార్టీల వలన సమాజంలో నీతి నిజాయితీలు కానరావడం లేదు. ఇప్పటికైనా ఉద్యోగుల బాగోగులపై చర్యలు తీసుకొని మాజీ వీఆర్ఏల కష్టాలు తీర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్‌లో ఎమ్మెల్యే నారాయణరెడ్డి చికిత్స



**మహేశ్వరం, మే 6 (నినాదం న్యూస్):** కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి వాహనం ద్విచక్ర ఢీకొని మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి నరేష్ అనే యువకుడు అక్కడి కక్కడే మరణించాడు. మరో యువకుడు బైరపాక పరుషరాములుకు తీవ్ర గాయాలయ్యాయి. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ శివారులో రామాసి పల్లి మైసమ్మ దేవాలయం వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఎమ్మె ల్యేకు కార్‌లో ఉన్న బెలూన్స్ ఓపెన్ కావడం వలన ఎమ్మెల్యేకు గాయా లయ్యాయి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , క్షతగాత్రులను కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.అక్కడ చికిత్స అందిస్తున్నారు.

## పీహెచ్‌సిని ఆకస్మిక తనిఖీ చేసిన వైద్య అధికారి కళావతి భాయి



**కేసముద్రం, మే 6, (నినాదం న్యూస్):**సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.కళావతి భాయి కేసముద్రం పీహెచ్‌సిని ఆకస్మి కంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు రికార్డులను, రిపోర్టులను పరిశీలించి ప్రతిరోజు సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఆస్పత్రికి వచ్చిన ప్రజలకు తగిన వైద్యం, సలహాలు ఇవ్వాల్సిందిగా ఆదేశించినారు. అలాగే ఈ వేసవికాలంలో కావలసిన మందులు, ఓఆర్ఎస్ అందుబా టులో ఉంచుకోవాల్సిందిగా ఆదేశించారు. కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని108 వాహనం తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించి స్టాఫ్ కి తగిన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వైద్యాధికారి డాక్టరు నంబి కిషోర్, కావేటి మంగమ్మ ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ఓ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కారు ఢీకొని ఒక వ్యక్తి మృతి ..

**మహేశ్వరం, మే 6 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనం ఢీకొని ఒక వ్యక్తి మరణించాడు మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ శివారులో రామాసి పల్లి మైసమ్మ దేవాలయం వద్ద ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొడితే అక్కడికక్కడే ఒక వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి క్షతగాత్రులను కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.





## అల్వాల్‌లో సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా మమ్మర ప్రచారం



**అల్వాల్, మే 6 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ అల్వాల్ 134 డివిజన్ పరిధి వెస్ట్ వెంకటాపురం తదితర ప్రాంతాలలో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ మల్కాజిగిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, సూర్య కిరణ్, రాజసింహారెడ్డి, సూర్యకిరణ్, దేవేందర్, ఉదయ్ కుమార్, మధు, నరసింగారావు, బబిత, కవితా, గాయత్రీ, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తా.

### కాంగ్రెస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి. కుందూరు రఘువీర్ రెడ్డి



**మిర్యాలగూడ, మే 5(నినాదం న్యూస్ ).** మిర్యాలగూడ ను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తానని నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడను ఒక స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి వ్యాపారస్తులు ,ప్రముఖులు అందరు సహకరించాలని కోరారు .మన సర్వీస్ మొత్తంలో ఒక లక్ష్యంతో పనిచే యాలని ఒక ప్రత్యేక నూతన ఒరవడిని సృష్టిం చాలని చెప్పారు.ఫలానా వారి పాలనలో పలానా వారి ఎంపీ అభ్యర్థి కాలంలో ఈ అభివృద్ధి చేశారు. వారి వలన సాధ్యమైందని ప్రజలు మనల్ని కొనియాడాలని అన్నారు. అందుకు ఒక్కో సందర్భంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని వ్యాపారస్తులు అందుకు సహకరించాలని కోరారు.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధికి ఒక ప్రత్యేక విజన్ తయారు చేస్తున్నట్లు ఆ విజన్ పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రముఖులతో చర్చించి ముందుకు వెళ్తామని చెప్పారు. రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ మాట్లా డుతూ మిర్యాలగూడ వాణిజ్య కేంద్రంగా అభి వృద్ధి చేయడానికి తమ వంతు సహాయ సహకా రాలు అందిస్తామని పేర్కొన్నారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశ్రమల ప్రోత్సాహం కింద ఏర్పాటుచేసిన పలు పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రాయితీలు రావాలని ఆ రాయి తీలు విడుదలకు స్థానిక ఎమ్మెల్యే , పార్లమెంట్ అభ్యర్థి లు సహకరించాలని కోరారు. డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సమస్యలు, రైతుల సమస్య పరిష్కా రానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని చెప్పారు.కార్యక్రమంలో మిల్లర్స్ నాయకులు మంచుకొండ వెంకటేశ్వర్లు, బండారు కుశలయ్య, గార్లపాటి ధన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్

**రాష్ట్రంలో మళ్లీ కేసిఆర్ హవా మొదలైంది..కేసముద్రం ప్రచారంలో మాజీ ఎంఎల్ ఏ శంకర్ నాయక్**





**కేసముద్రం మే 6 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ 6. గ్యారంటీ ఇచ్చి వాటిని 100 రోజుల్లో అమలు చేసి తీరుతామని ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టిందని మాజీ శాసనసభ్యుడు బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచార నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి మాలోత్ కవిత తరపున మాజీ శాసనసభ్యులు భానోత్ శంకర్ నాయక్ మరియు మండల పరిధిలోని బిఆర్ఎస్ శ్రేణులు కేసముద్రం పట్టణంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రజలను మభ్యపెట్టి నయవంచన చేసి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేటికి ఏ ఒక్క గ్యారెంటీ పథకం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. తెలంగాణలో కెసిఆర్ నాయకత్వంలో గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలో రైతులు, అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందంచి మంచి పరిపాలన కొనసాగిందని అన్నారు. నేటికీ రైతులకు రైతుబంధు,అందక కరెంటు, మంచినీళ్లు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ వాళ్ళు ప్రజలను ఓట్లు అడుగుతున్నారని అన్నారు. కెసిఆర్ దిగిపోగానే తెలంగాణ ఈ 4 నెలల్లో మళ్లీ 15 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిందని, ప్రజలు మంచినీళ్లకు కరెంటుకు రోడ్లు ఎక్కె పరిస్థితులు వచ్చాయని, కెసిఆర్ అధికారంలో ఉండగా ఏ ఒక్క ఆడబిడ్డ మంచి నీటి కొరకు బిందెలు తీసుకుని రోడ్డు ఎక్కిన సందర్భం ఈపదేళ్లలో ఎక్కడ లేదని అన్నారు, కానీ కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే జనాలు మంచినీటికి అవస్థలు పడుతున్నారని అనేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాన్ని గ్రహించి ఎన్నికల్లో తెలంగాణకు శ్రీరామ రక్ష అయిన బిఆర్ ఎస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీని అడుగు తుంటే బూతులతో సమాధానాలు, దేవుళ్లపై ప్రమాణాలు తప్ప ఈ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసింది శూన్యమని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ మార్కెట్ చైర్మన్ పర్సన్ నీలం సువాసిని దుర్గేష్, మండల అధ్యక్షుడు డాక్టర్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షుడు వీరు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, ఇంటికన్నె నాయకులు గణపురం రమేష్ మాజీ వార్డు సభ్యులు తరాల వెంకన్న, నర్సింగం వెంకటేశ్వర్లు, లలిత మాజీ మండల అధ్యక్షుడు గుంజ పొడుగు కొమ్మాలు, మిట్ట గడుపుల మహేందర్, అశోక్, జీకే, మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భీమా నాయక్, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలి



**చౌటుప్పల మే 6(నినాదం న్యూస్ )** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో 12వ వార్డు 41వ బూతులో ఎన్నికల ప్రచారం... పార్లమెంటు ఎన్నికల సందర్భంగా భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటికి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించడం జరి గింది ఈ సందర్భంగా ప్రజాస్పందన అనూహ్యంగా ఉన్నది గత అసెంబ్లీ ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డిపై నమ్మకంతో ఓట్లు వేశాము ఈసారి కూడా ఆయన సూచించిన అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఓటేసి గెలిపి స్తామని ప్రజలు మాటిస్తున్నారు నూతన కాంగ్రెస్ ప్రభుత్వం పై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై పూర్తి నమ్మకంతో మాకు మాట ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారంటీలు నెరవేర్చాలని ప్రజలు కోరుతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా ప్రజలకు 6 గ్యారంటీల కార్డు పంపించి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని గ్యారెంటీ కార్డును లబ్ధిదారుల ఇచ్చి కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటేయమని కోరడం జరిగింది.. కార్యక్రమంలో 12 13 వ వార్డు కోఆర్డినేటర్స్ బొబ్బిళ్ళ మురళి, పాక చిరంజీవి,మాజీ వార్డు సభ్యులు ఎస్.కె జానీ బాబు, 12వ వార్డు అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్, జాజుల శివ గౌడ్, అల్లి కృష్ణ, బొమ్మకంటి శ్రీకాంత్, జాల శ్రీకాంత్, సుల్తాన్ శేఖర్, వెంకటేష్, బొంబాయి రాజు, తదితరులు పాల్గొన్నారు

# కరోనా క్లిష్ట సమయాన్ని మోదీ ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొంది

## జేపీ నడ్డా



**చౌటుప్పల్ మే 6( నినాదం న్యూస్ )**ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ నంబర్ వన్ అవుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విశ్వాసం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చౌటుప్పల్లో పర్యటించారు. బూర నర్సయ్య గౌడ్కు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ ఐదో స్థానంలో ఉందన్న ఆయన, త్వరలోనే మూడో స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు.ఎన్డీఏ సర్కారు కృషి వల్లే, దేశంలో 25 కోట్ల మంది పేదల జీవితాల్లో వెలుగులు విరజిమ్మాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వివరించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్లో జరిగిన సభలకు హాజరైన ఆయన, భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మొదటి నుంచి రిజర్వేషన్లకు ఆ పార్టీ వ్యతిరేకమన్న నడ్డా, ఇటీవల పదేపదే బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుండటంపై మండిపడ్డారు. బీజేపీ రిజర్వేషన్లను తొలగించదని స్పష్టం చేశారు. ప్రధాని అన్న యోజన కింద 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్నట్లు వివరించిన ఆయన, తెలంగాణలోనూ 2 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద రైతులకు ఏటా రూ.6 వేలు ఇస్తున్నట్లు చెప్పుకొచ్చారు.కరోనా క్లిష్ట సమయాన్ని మోదీ ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని బీజేపీ అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. మోదీ నాయకత్వంలో భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల దేశంగా ఎదిగిందన్న ఆయన, వచ్చే ఐదేళ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆటోమొబైల్ రంగంలోనూ భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉందని తెలిపారు. పదేళ్ల క్రితం మన ఫోన్లపై మేడిన్ చైనా, మేడిన్ కొరియా అని ఉండేదని, ఇప్పుడు మనం వాడుతున్న ఫోన్లపై మేడిన్ ఇన్ భారత్ అని ఉంటోందన్నారు.

## రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో

# గెలిపించాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి**



**కోదాడ,ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే యన్ పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ పార్లమెంటు ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకి అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొరుతు అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ముందుగా గొండ్రియాల గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గొండ్రియల,కొత్తగూడెం,లకారం,శాంతినగర్ గ్రామాలలో పర్యటించి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్య క్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,మండల నాయకులు బుర్రా పుల్లారెడ్డి,డేగ కొండయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,రాఘవ రెడ్డి,ఈదుల కృష్ణయ్య, వెంపటి వెంకటేశ్వర్లు,బుర్రా నర్సిరెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల్ మీరా,గొండ్రియల గ్రామ శాఖ గౌట్టేముక్కల బాబురావు, మందపల్లి వెంకటేశ్వర్లు,కొత్తగూడెం గ్రామ శాఖ భూక్య బాబురావు,కిసాన్ సెల్ అధ్యక్షుడు భూక్య రవి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ ఇంటి బిడ్డ నై వస్తున్న ఆదరించి ఆశీర్వదించండి

**సింగాపురంలో ప్రచారం నిర్వహించిన వొడితల ప్రణవ్**



**జమ్మికుంట, మే 6 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తన సొంత గ్రామమైన సింగాపురంలో మంగళవారం రాత్రి విస్తృతంగా ప్రచారం చేశారు. సింగాపురం గ్రామంలో గడప గడపకు తిరుగుతూ కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రణవ్ ప్రచారం చేశారు. తమ గ్రామ బిడ్డ ఇంటింటికి రావడంతో సింగాపురం గ్రామ ప్రజలు పులకించిపోయారు. ప్రణవ్ బాబు ప్రచారం చేయడంతో గ్రామస్తులంతా మీకు అండగా ఉంటాము మీరు చెప్పిన వారికి ఓటు వేస్తామని ఆయనతో అన్నారు. అనంతరం మాట్లాడుతూ తన సొంత గ్రామంలో అత్యధిక మెజార్టీ తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు నాంది పలుకుతానని నా గ్రామస్తులంతా కూడా నాకు మద్దతుగా ఉన్నారని వారి గ్రామ బిడ్డగా నన్ను వారంతా కూడా మంచి మనసుతో ఆశీర్వదిస్తున్నారని ప్రణవ్ తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరు కిరణ్ మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## 19 వార్డులో విస్తృత ప్రచారం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 06( నినాదం న్యూస్):** నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సూర్యాపేట పట్టణంలోని 19 వ వార్డులో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత రాజకీయాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై విసుగు చెందారని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ కౌన్సిలర్ సుంకరి అరుణ రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### రెండేళ్లలో ఎస్సెల్బీసీ పనులు పూర్తి చేసి

# నీళ్లు అందిస్తాం..

## కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిలి

**నల్గొండ బ్యూరో, మే 6(నినాదం న్యూస్ )** ??రెండేళ్లలో ఎస్సెల్బీసీ సొరంగం పనులను పూర్తి చేసి నీళ్లు అందిస్తామన్నారు నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి. దేవరకొండ నియోజకవర్గంలోని అంగడిపేట, కొండమల్లేపల్లి మండలాల్లో సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్, సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. డిండి, అక్కంపల్లి, పెద్దగట్టు ఎత్తిపోతల పథకం పనులను కూడా పూర్తి చేసి దేవరకొండను సస్యశ్యామలం చేస్తామన్నారు. బాలు నాయక్ తో కలిసి దేవరకొండను మిగతా నియోజవర్గాలకు ధీటుగా అభివృద్ధి చేస్తామని రఘువీర్ రెడ్డి హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ లకు తగిన గుణపాఠం చెప్పాలని సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తన హయాంలోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో తనకిచ్చిన మెజార్టీ కంటే అధిక మెజార్టీ ఇచ్చి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే బాలునాయక్ దేవరకొండ ప్రజానీకాన్ని కోరారు. ఎమ్మెల్యే నిధులకు, ఎంపీ నిధులు తోడైతే దేవరకొండను మరింత అభివృద్ధి చేసుకునే అవకా శముందన్నారు. తాత గడ్డంపల్లి నారాయణరెడ్డి, నాన్న జానారెడ్డి మాదిరిగానే తన అన్న రఘువీర్ రెడ్డికి ప్రజాసేవ చేసే అవకాశాన్ని కల్పించాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి అభ్యర్థించారు. దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచి రఘువీర్ రెడ్డి చరిత్ర సృష్టిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, పెద్దసంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిపై కేసు

**జమ్మికుంట మే 6బీ(నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని జమ్మికుంట పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, బ్లూ కోల్డ్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా వీణవంక మండలం వాల్బాపూర్ గ్రామానికి చెందిన దోమటి రాజు (27) అనునతడు వల్బాపూర్ గ్రామంలో బెల్ట్ షాపు నడుపుతూ జమ్మికుంట నుండి అక్రమంగా మద్యం తరలించుచున్న( 20) రాయల్ స్టాక్ క్వార్టర్స్ (18) ఇంపీరియల్ బ్లూ క్వార్టర్స్ మూడు బ్లెండర్స్ ప్రైడ్ కోటర్స్ మొత్తము (41) కోటర్స్ దాని విలువ సుమారు రూ 8430 విలువగల మద్యం దొరికిందని దరఖాస్తు ఇవ్వగా జమ్మికుంట సీఐ వరగంటి రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### తెలంగాణ పదాన్ని తొలగించి

# తన గొయ్యి తానే తవ్వుకున్న కేసీఆర్

- **అమిత్ షా వచ్చి 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తా మనీ అంటుండు**
- **స్థానిక బిజెపి పార్టీ అభ్యర్థి హిందూత్వం గురించి మాట్లాడుతాడు ,రిజర్వేషన్లను రద్దు చేస్తామంటాడు.**
- **కటకం మృత్యుంజయం, మాజీ ఎమ్మెల్యే టిపిసిసి అధికార ప్రతినిధి**



**కరీంనగర్, మే 6(నినాదం న్యూస్):**కేంద్రంలో మళ్లీ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడితే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటారు. ముస్లింల రిజర్వేషన్లు ఎందుకు రద్దు చేయాలి రాజ్యాంగంలో ఉన్న లౌకిక పదాన్ని తీసివేయాలన్న ఆలోచన ఎందుకు వచ్చింది బీజేపీకి మెజార్టీ ప్రజాసంక్షేమాన్ని బిజెపి ఏనాడు మరిచి పోయింది, 10 సంవత్సరాలు అధికారంలో ఉండి చేయని పనులు ఇప్పుడు మళ్లీ గెలిస్తే పనులు చేస్తామని చెబుతూ ఉన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా అభివృద్ధి విషయంలో వెనుకబడిన బిఆర్ఎస్ నేత కేసిఆర్ కు తెలంగాణ పదాన్ని ఉచ్చరించే హక్కు లేదు.టిఆర్ఎస్ ను ,బి ఆర్ ఎస్ గా మార్చి పార్టీ నుండి తెలంగాణ పదాన్ని తొలగించి తన గొయ్యి తానే తవ్వుకున్న కేసీఆర్ ,తెలంగాణ రాష్ట్రం ఉద్యమకారులు, కళాకారులు, కవులు, విద్యార్థుల ఉద్యమాలతో , 1200 మంది ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డది. బి ఆర్ ఎస్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలింది, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కేసీఆర్ అవినీతి పాలనకు కేంద్ర బిందువు అయింది. గ్రానైట్ ,ఇసుక మాఫియాలతో వాటి ఆనవాళ్లు లేకుండా చేసినారు, ఒకటే నెంబర్ ప్లేట్ తో ఉన్న సుమారు 100 వాహనాల్లో ఇసుకను హైదరాబాద్ వంటి నగరాలకు తరలించిన అడిగే దిక్కులేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక అవసరాలకే ఇసుక తీసుకువెళ్లే అవకాశం కల్పించినాము. అది కూడా ట్రాక్టర్లతో మాత్రమే. కాంగ్రెస్కు ఎనిమిది, బిజెపికి ఎనిమిది సీట్లు పంచుకున్నారని, హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీకి ఏమి సీట్లు రావని చెప్పకనే చెప్పిండు.బిఆర్ఎస్ పార్టీ వారిని కరీంనగర్లో తీగల వంతెన కట్టమని ఎవడు అడిగిండు. బి ఆర్ ఎస్ వారు చేసినటువంటి పాపాలు నేడు ఈ రాష్ట్రానికి శాపాలుగా మారినాయి. కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించకుండా కెసిఆర్ ను జైలుకు పంపించలేదంటే కేసీఆర్ కు మోడీకి మధ్య ఉన్న చీకటి ఒప్పందం వల్లే.టిఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదు ఉద్యమ పార్టీ అని, బి ఆర్ ఎస్ గా మార్చి మహారాష్ట్రలో సభ పెట్టడానికి తెలంగాణ ,ఆంధ్ర రాష్ట్రాల నుండి 50 వేల వాహనాల్లో తరలించింది నిజం కాదా. కాంగ్రెస్ పాలనలో గరీబి హటావో అంటే, బిజెపి, బిఆర్ఎస్ పాలనలో గరీబుకు హటావో అంటుండ్రు. గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబం పార్టీ కోసం గాంధీ కుటుంబం 196 కోట్లు దారా దత్తం చేసింది. అదే కవిత ఆరు లక్షల గడియారం పెట్టుకుంది, మోడీ 10 లక్షల సూటు ధరిస్తాడు, ఎంతసేపు మీకు సంపద మీదనే ఆలోచన, రాముడు పేరుమీద బ్రతకాలని ఆలోచనలో ఉన్నారు.కాంగ్రెస్ కు 13 నుండి 14 సీట్ల వరకు వస్తాయని ఆలోచనలో ఉంది, బి ఆర్ ఎస్ కు గుండు సున్న, బిజెపికి మూడు లేదా నాలుగు సీట్లు రావచ్చు, ఎంఐఎం కు ఒక సీటు వస్తుందని అన్నారు.ఈ విలేకరుల సమావేశం లో మాజీ ఏం ఎల్ఏ ఆరెపల్లి మోహన్, మాజీ ఏం ఎల్ సి, సంతోష్ కుమార్, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, నాయకులు చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గూటికి జమ్మికుంట మాజీ ఎంపీపీ ఏబూసి రామస్వామి



**జమ్మికుంట, మే 6 (నినాదం న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జమ్మికుంట మాజీ ఎంపీపీ ఏబూసి రామస్వామి బిజెపి పార్టీలో చేరారు. సోమవారం జమ్మికుంట పట్టణానికి వచ్చిన ఎంపీ బండి సంజయ్ ను తన నివాసానికి ఆహ్వానించి ఆయన సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్న జమ్మికుంట మాజీ ఎంపీపీ ఏబూసి రామస్వామి. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ నరేంద్ర మోడీ కి దేశం మీద ఉన్న భక్తి కి ప్రపంచ దేశాలు భారత వైపు చూస్తున్న తరుణంలో భారతదేశం బాగుండాలంటే మనందరం కమలం గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ వారు నిలబెట్టిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని దేశంలో మోడీ జిల్లాకు బండి అవసరం ఉన్నంత ఉందని అందుకే బండి సంజయ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరడం జరిగిందని సంజయ్ గెలుపు కొరకు తన వద్ద కృషి తప్పకుండా చేస్తానని ఆయన అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ 12,000 కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వారి శ్రమకు మనం ఫలితాన్ని అందించాలని అందుకోసమే బిజెపిలో చేరుతున్నానని అన్నారు.కార్యక్రమంలో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, బూతు అధ్యక్షుడు పొనగంటి రవికుమార్, ఆకుల పోచయ్య, పొనగంటి సతీష్, ఆదర్శ్,పొనగంటి ప్రశాంత్, పొన్నగంటి మల్లయ్య, పచ్చిమట్ల శ్రీకాంత్, సిరియాల విజయ్,బోనగిరి అరుణ్, అంజి, వెంకటేష్, కామిశెట్టి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అడ్వకేట్ల సమస్యను పరిష్కరిస్తాను

### బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కే సునీల్ గౌడ్



**చౌటుప్పల్ మే 6( నినాదం న్యూస్ )**చౌటుప్పల్ బార్ అసోసియేషన్ సందర్శించిన బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కే సునీల్ గౌడ్ చౌటుప్పల్ బార్ అసోసియేషన్ లో ఉన్నటువంటి అడ్వకేట్ల సమస్యను పరిష్కరిస్తానని తెలపడం జరిగింది. అదేవిధంగా జూనియర్ అడ్వకేట్లకు ప్రభుత్వం ఇస్తానన్నటు వంటి ఆర్థిక సహకారాన్ని కొరకై పోరాడతానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బార అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి రాపోలు వేణు, సహా కార్యదర్శి జల్లా రమేష్,స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ మక్తల్ నరసింహ, లైబ్రరీ సెక్రటరీ నర్రి స్వామి, న్యాయవాదులు ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటచలం, దాచేపల్లి చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో బీజేపీ భారీ ర్యాలీ



**మల్యాల, మే 6(నినాదం న్యూస్ )** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మల్యాల బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి భారీ ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కి మద్దతుగా మండలంలోని బిజెపి కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. మల్యాల అగండి బజారు నుండి బ్లాక్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బీజేపీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు నెల్ల శ్రవణ్, గాజుల మల్లేశం మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రంలో బిజెపి విధానం పాలమూరులో డీకే అరుణ నినాదం ఒకటే

## ప్రజల అగచాట్లుకు బిజెపి,బిఆర్ఎస్ కారణం!: చల్లా వంశీచంద్ రెడ్డి.





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 6(నినాదం న్యూస్):** సోమవారం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో ధన్వాడ మండలంలోని హనుమాన్ పల్లి,కొండాపూర్, కిష్టాపూర్, రాంకిష్టయ్య పల్లి గ్రామాలలో మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి విస్తృతంగా పర్యటించి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వారు నివాళులర్పించారు.
కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీఎన్జీవో నేత రాజేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరి ముదిరాజ్,జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ యాదవ్,రాష్ట్ర బీసీ సెల్ నాయకులు విజయ్ కుమార్,మాజీ సర్పంచులు గోవింద్ నాయక్,శేఖర్ రెడ్డి, సురేందర్,కాలప్ప,అనంత రెడ్డి,అజయ్, సాయిలు, శ్రీనివాసులు,వెంకట్ రెడ్డి,సయ్యద్, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ మన నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేసి సాగునీరు అందించడానికి నిధులు కేటాయించి పనులకు శ్రీకారం చుట్టారని అదే బాటలో మనందరం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలచి అన్ని గ్యారంటీ పథకాలను సాధించుకొని మరింత అభివృద్ధి చెందేందుకు జరుగబోయే ఎంపీ ఎన్నికల్లో వంశీచంద్ రెడ్డికి అత్యధిక ఓట్లేసి గెలిపించాలని ఆమె కోరారు.
చల్లా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ మన ప్రాంతం వలసతో అల్లాడుతున్న సమయంలో మన జిల్లా పేరు చెప్పి రాజకీయ పబ్బం గడిపి గద్దెనెక్కిన బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు నేడు అదే మభ్యపెట్టే మాటలతో మళ్ళీ గ్రామాల్లోకి వచ్చి ఓట్లడగడం సిగ్గుచేటని అయన విమర్శించారు.
అనాడు పాలమూరు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హాయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పేరుతో కెఎల్ఐ,నెట్టెంపాడు,కోయిల్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించి సాగునీరు అందించిన చారిత్రాత్మక ఘట్టాలు ప్రజలలో చెదిరిపోలేదని అయన పేర్కొన్నారు. 10 ఏండ్ల బిజెపి,బిఆర్ఎస్ పార్టీల పరిపాలన మూలన ఈ ప్రాంతం కరువుతో అల్లాడిపోతుం టే ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులకే నిధులు పెంచి దోచుకున్నారే తప్పా, ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు అందించలేదని అయన ఆరోపిం చారు. ఈ 10 ఏండ్ల పాలనలో పాలమూరు ప్రజల అగచాట్లకు కెసిఅర్,నరేంద్ర మోడీ కాం ణమని అయన విమర్శించారు. దేశంలో రాష్ట్రంలో దోపిడీ దొంగల ముఠాలాగా ఏర్పడి ప్రజా సంపదను దండుకుని అదానీ, అంబానీలకు నరేంద్ర మోడీ అప్పజెప్పుతుంటే మరో పక్క కెసిఅర్ కుటుంబ సభ్యులు మాత్రం ప్రభుత్వ పథకాల మాటున ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారని అయన ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఅర్ పిట్టలదొరగా అవతారమెత్తి పాలమూరు జిల్లాను జల దరువుగా మారుస్తానని చెప్పి ప్రజలకు చావు డప్పు మోగించిన చరిత్ర హీనులు కెసిఅర్,కేటీఆర్,హరీష్ రావు లని అయన దుయ్యబట్టారు. నిజంగా ఈ ప్రాంతంపై కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి నాయకులకు గానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు గాని చిత్తశుద్ధి ఉంటే డజన్ మంది ఉన్న ఆనాటి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మీ పార్టీలను ఎందుకు నిలదీయలేక పోయారో...! ప్రజలకు వివరించాలని అయన డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో హవా రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో సొంతగడ్డకు కొంత లాభంలా కాకుండా నా ప్రాంతం,నా ప్రజలు సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో కొడంగల్,నారాయణపేట ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని అదేవిధంగా సగంబండ నిర్వాసితులకు గుదిబండగా మారిన బండను బద్దలు కొట్టి ప్రజల వెతలు తీర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.
పాలమూరు ప్రజలను నిలువు దోపిడీ చేసిన బిజెపి,బిఆర్ఎస్ ద్రోహులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బిజెపి పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు,డీజిల్,పెట్రోల్, వంటగ్యాస్ ధరలు ఆకాశానికి ఎక్కి ప్రజలను ముద్దాడుతుంటే...! డికె అరుణ మాత్రం ఆ మరుకలను చెరిపివేసి ఉజ్వలంగా ఊరేగుతూ మహిళలను ఓట్లడగడం విచిత్రంగా వుందని అయన పేర్కొన్నారు. రైతులను నట్టేట ముంచే వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చినప్పుడు కనబడలేని డికె అరుణ...! ఇప్పుడొచ్చి రైతులను ఫసల్ భీమా పథకం అంటూ రైతులకు గుండు సున్న పెట్టి గండికొట్టేందుకు బయలుదేరిందని అయన పేర్కొన్నారు.

**పాలమూరు ప్రజలారా..**

తస్మా జాగ్రత్త..! డికె అరుణకు ఓటేస్తే మన ప్రాంత పర్యావరణాన్ని,ప్రజల,మాన, ప్రాణా లను బతికుండగానే కుబేరులకు అమ్మేందుకు సిద్ధమై ప్రణాళిక సిద్ధం చేసుకొని ఎంపీ అయ్యి కేంద్రమంత్రి అవ్వాలని చూస్తుందని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీపై,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆసత్య ఆరోపణలు చేస్తోందని ఆయన తెలిపారు.రైతులు సాగునీరుతో,యువత ఉద్యోగ,ఉపాధిలో రంగాలలో ముందడుగు వేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపనకు మనందరం అండగా నిలబడి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తనను మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించి,పాలమూరు జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని అయన కోరారు.

## కారు దిగి చెయ్యి అందుకున్న పోతిరెడ్డిపల్లి వాసులు.



**జమ్మికుంట, మే 6 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ పార్టీకి పలువురు నాయకులు కార్యకర్తలు రాజీనామాలు చేస్తూ కారు దిగి హస్తం గూటికి చేరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ హుజ రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ మాజీ వార్డు సభ్యులు తిప్పని అజయ్ కుమార్ గౌడ్ బిజెపి ఆదిలాబాద్ జిల్లా బైంసాలో ఫుల్ టైం వర్కర్ గా పని చేసిన వీర్ల రఘు జల్లు అశోక్ తిప్పని సంతోష్ ఆషాడపు వినయ్ రాపర్తి అక్షయ్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు లేదని గ్రామం అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను స్వాగతిస్తూ గ్రామంలోని యువకులందరూ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని యువ నాయకుడు ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కష్టపడి పని చేస్తామని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.

## యువతి, యువకులు రైల్వే ఉద్యోగాలకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలి



**మల్హర్ రావు, మే 6 ( నినాదం న్యూస్):** మల్హర్ రావు మండలంలోని వివిధ గ్రామా లకు చెందిన 18 సంవత్సరాల నిండి పదవ తరగతి మొద లుకొని అపై చదువులు చది విన యువతి యువ కులు రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్-2024 ప్రకటించిన ఉద్యోగ నోటిఫి కేషన్ కోసం పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో కాటారం డిఎస్పి కార్యాలయంలో ఆన్లైన్ అప్లికేషన్ చేయడం జరుగుతుందని ఇందుకోసం అభ్యర్థులు విద్య, కులం, ఆధార్ కార్డు పత్రాలతో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఈమెయి ల్ ఐడి, మొబైల్ నెంబర్లతో సంప్రదించాలని ఎస్సై తెలిపారు.ఆన్లైన్ అప్లై చేసుకున్న అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసు కుంటే ఉచిత స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 14తో గడువు ముగుస్తుందని ఇట్టి అవకాశాన్ని యువతి యువ కులు సద్వినియోగపరుచుకోవాలని ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు.

## సింగిల్ విండో చైర్మనగా ప్రశాంత్ రెడ్డి



**కాటారం మే 06 నినాదం న్యూస్ :**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి అధ్యక్షులుగా తోటపల్లి ప్రశాంత్ రెడ్డి ఎన్నికైనారు. సోమవారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన సమావేశంలో గంగారం డైరెక్టర్ గా ఉన్న ప్రశాంత్ రెడ్డిని డైరెక్టర్లు ఎన్నుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహకార అధికారిణి శైలజ సమక్షంలో ప్రశాంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గతంలో అధ్యక్షులు ఉన్న చల్ల నారాయణరెడ్డి పై పెట్టిన అవిశ్వాసం నెగ్గడంతో డైరెక్టర్లు నూతన అధ్యక్షులుగా ప్రశాంత్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డబ్బేట స్వామి, డైరెక్టర్లు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, చీమల సత్యం, అజయ్, బాసాని హిమాకర్, మారుపాక రాజేశ్వరి, సీఈఓ ఎడ్ల సతీష్, సొసైటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి మే 06 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని తూర్పు నియోజకవర్గం వరంగల్ శివనగర్ లోని కె పి ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఖిలా వరంగల్, వరంగల్ మండలం, సిటీ అసోసియేషన్ వైద్య సోదరులు, ఉమ్మడి ఆత్మీయా సమ్మేళనం మామిడి ఈశ్వరయ్య అధ్యక్షన ఆర్ఎంపి,పిఎంపిల సమావేశము జరిగినది. ముఖ్యఅతిథిగా అటవీ, పర్యాటక, దేవా దయశాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆర్ఎంపి,పిఎంపీల అసోసియేషన్ నాయకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్ఎంపి, పీఎంపీలపై జరుగు తున్న దాడులను, అరికట్టించాలని, మేము మా పరిధిలో వైద్యం చేస్తున్నాము మాపై ఏ విధమైన దాడులు జరగకుండా చేయాలని, గత 50 సంవత్సరాల నుండి ఈ వృత్తినే ఎంచుకొని జీవనం కొనసాగిస్తున్నామని, ప్రస్తుత పరిస్థితుల్లో మాపై చేస్తున్న దాడులను మానసికంగా మమ్ములను మనో బాధకు గురి చేస్తున్నాయని, ఇప్పుడు ఈ వయసులో వేరే వృత్తిని ఎంచుకొని చేయలేమని, గతంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిర్వహించిన పారామెడికల్ కోర్సులను, మా వృత్తిని కొనసాగించేటట్టుగా చేయాలని వారు మంత్రిని కోరారు.గతంలో మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నిర్వ హించిన పారామెడికల్ కోర్సులను మా వృత్తిని కొనసాగించేలా చేయాలని మంత్రిని వారు కోరారు. అందుకు వెంటనే స్పందించిన మంత్రి మీరు మీ పరిధిలో వైద్యం చేస్తూ మీ వృత్తిని కొనసాగేలా చేస్తానని, ఎలాంటి ఇబ్బందులు కలుగా కుండా చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, నరేంద్ర శ్రీనివాస్, రాజమౌళి, జ్ఞానేశ్వర్, భాస్కర్, మోహన్, పి ఎం పి, ఆర్ ఎం పి వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణా మాలమహానాడు ఆధ్వర్యంలో పిపికి సన్మానం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 6(నినాదం న్యూస్):**హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర రావును తెలంగాణ మాలమహానాడు జిల్లా నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు.మంచిర్యాల పట్టణం లోని శుభం కన్వెన్షన్ హాల్ లో హైకోర్టు పిపి ఆత్మీయ సన్మాన కార్య క్రమంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు.కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు మాలమహానాడు రాష్ట అధ్యక్షులు జూపాక సుదీర్,జాతీయ ఉపాధ్యక్షులు ధమ్మ నారాయణ, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దళిత రత్న కుంబాల రాజేష్,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్ట మధుకర్,రాష్ట్ర అధికార ప్రతినిధి భూపెల్లి మల్లయ్య, స్టేట్ సెక్రటరీ మాలెం చిన్నయ్య,మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రవి,హాజీపూర్ మండల అధ్యక్షులు ఆనే రాజేష్,గౌరవ అధ్య క్షులు మామిడి రమేష్,బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు సోగాల రవి కుమార్, కూనరవి,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దాసరి ప్రతాప్,బెల్లంపల్లి పట్టణ కోశాధికారి పట్నం చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమిస్తాపూర్ మున్సిపాలిటీ, లోకాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు



**ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో, మే 6(నినాదం న్యూస్)** కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డి కి మద్దతు గా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ లో కాంగ్రెస్ శ్రేణులు సోమవారము విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. 5వ వార్డులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ 5 గ్యారెంటీల కార్డును ఓటర్లకు అందజేసి పథకాల గురించి వివరించి వంశీ చంద్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రతి ఇంటికి వెళ్లి పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి కి కేటాయించిన హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో నాయకులు నరేందర్, మచ్చుందర్, ఆనంద్, బత్తుల మల్లేష్, పవన్ కుమార్, శివరాములు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గొడకొండ్ల లో కాంగ్రెస్ సమావేశం



**చింతపల్లి, మే 6(నినాదం న్యూస్)** నలగొండ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మండలంలోని గొడకొండ్లలో ఉన్న వూరే యాదయ్య గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ,మండల నాయకుల సమావేశాన్నిఏర్పాటు చేసినట్లు ఎంపిపి .కొండూరు భవాని పవన్ కుమార్ తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభం కానున్న ఈ సమావేశానికికాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు , ఎన్ఎస్ యుఐ. నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## మామిడి రైతుకు అపార నష్టం....





**కోదాడ,ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** ఈదురు గల బీభత్సంతో పచ్చని పంటలపై ప్రకృతి పంజా విసిరింది. అకాల వర్షంతో అన్నదాతలకు అపార నష్టం వాటిల్లింది. అనంతగిరి మండలంలోని పాలవరం గ్రామానికి చెందిన దొంతగాని వెంకటనారాయణ అనే రైతు తన 3 ఎకరాల మామిడి తోటలో ఆదివారం రాత్రి వచ్చిన తుఫానుకు బారి స్థాయిలో మామిడికాయలు నేలపాలయ్యాయి.వరి పంటలో వచ్చిన నష్టాన్ని మామిడి కాయలు అమ్మి వచ్చిన లాభంతో నష్టాన్ని పూడ్చుకుందాం అనుకున్నాడు. కానీ తుఫానుకు మామిడికాయల మొత్తం నేలరాలి తీవ్ర నష్టం వాటిల్లడంతో మళ్లీ అప్పుల లోతుకు కోరుకుని పోయానని రైతు కన్నీరు మున్నీరయ్యాడు.తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈదురుగాలిలా బీభత్వానికి అనంతగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న నల్లపోతుల హరి వెల్డింగ్ షాప్ పైకప్పు గాలి బీభత్వానికి కొట్టుకొని పోవడంతో, తన జీవనాధారం కోల్పోయానని ప్రభుత్వం ఆదుకోవాలంటూ హరి వేడుకున్నారు. మండలంలోని వాయలసీంగారం గ్రామానికి చెందిన శీలం గోపయ్య ఇంటి పైన రేకులు కూడా కొట్టుకొని పోవడంతో నిలువ నీడ లేక వారి కుటుంబం ఆపన హస్త కోసం ఎదురుచూస్తుంది....

# నేడు సిపిఎం కరీంనగర్ పార్లమెంట్ స్థాయి సమావేశం

### ఎన్నికల మేనిఫెస్టో బుక్ లెట్ విడుదల చేసిన సిపిఎం



**కరీంనగర్, మే6(నినాదం న్యూస్ )**ఈరోజు స్థానిక కోతి రాంపూర్ లోని ముకుందలాల్ మిస్టర్ భవన్ లో సిపిఎం ఎన్నికల మేనిఫెస్టో బుక్ లెట్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ, మంగళవారం ఉదయం 10 గంటలకు సిపిఎం కరీంనగర్ పార్లమెంట్ స్థాయి సమావేశాలు జరుగుతున్నాయని పార్టీ సానుభూతిపరులు సభ్యులు ముఖ్య నాయకత్వం హాజరై విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలో గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి దేశ సంపదను కార్పొరేంట్ శక్తులకు అప్పనంగా అమ్మి వేసిందని, తనకు కుటుంబమే లేదంటున్న మోడీ అంబానీ, అదాని లాంటి కార్పొరేట్ కంపెనీ తన కుటుంబం అని ప్రజలు కష్టపడి కట్టిన పన్నులను, ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముతున్నారని ఎద్దేవా చేశారు. బిజెపి అధికా రంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహి రంగ వేదికల ద్వారానే చెబుతున్నారని భారత దేశ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి ప్రమాదం తొలగించే విధంగా బిజెపి వ్యవహరిస్తుందని అన్నారు. మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనా ర్టీలకు తీవ్ర నష్టం కలిగించే విధంగా వ్యవహ రిస్తుందని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని అన్నారు. బిజెపి అధికారం లోకి వచ్చాక నిత్యవసర సరుకులు ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని ఉద్యోగాలు కల్పించ కుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని, ఆకలి సూచిక పట్టికలో భారతదేశాన్ని అగ్రస్థా నంలో నిలపడానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని అన్నారు. కమ్యూనిస్టులు బలపరి చిన ఇండియా కూటమి అభ్యర్థి వెలిచాలా రాజేందర్‌రావు గెలుపుకు కృషి చేయాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయమని అన్నారు. రేపు నగరంలోని ముకుందలాల్ మిశ్రా భవన్ లో జరిగే సిపిఎం కరీంనగర్ పార్లమెంటు స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గేట్ల ముకుంద రెడ్డి, వర్ణ వెంకటరెడ్డి గుడి కందుల సత్యం, జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు యు. శ్రీనివాస్, ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలను పరిశీలించిన కలెక్టర్ దాసరి హరిచందన



**నల్గొండ బ్యూరో,మే 5(నినాదం న్యూస్)** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి నల్గొండ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహిస్తున్న ఈవీఎంల కమిషనింగ్ లో భాగంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవీఎంల కమిషనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పరిశీలించారు. ఈవీఎంల కమిషనింగ్ చేస్తున్న సందర్భంలో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయా అనే విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ ఆర్ డి ఓ, ఏ ఆర్ ఓ శ్రీనివాసరావు, మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.


## ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి.

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన .**



**నల్గొండ బ్యూరో, మే 6(నినాదం న్యూస్):** ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునెందుకు వచ్చిన ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ప్రక్రియను తనిఖీ చేశారు . పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు వచ్చిన ఉద్యోగులకు అసౌకర్యం కలగకుండా హెల్ప్ డెస్క్ ఏర్పాటు,అవసరమైన టెంటు, కుర్చీలు, అలాగే తాగునీరు ఏర్పాటు చేయాలని , హెల్ప్ డెస్క్ లో సిస్టం లేదా లాప్టాప్ ఆధారంగా ఎపిక్ ను పరిశీలించి ఓటు వేసే గది ఇతర వివరాలను స్పష్టంగా తెలియజేపాలని ఆదేశించారు. ఓటు వేసేందుకు వచ్చిన ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఓటు వేసేలా అవకాశం కల్పించాలని ఆమె తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## గుండె పోటుతో భజన మండలి సభ్యుని మృతి



మల్యాల, మే 6(నినాదం న్యూస్ ) మల్యాల మండల చెందిన సూర కిషన్ ప్రసాద్ అనే భజన మండలి సభ్యుడు సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. మండల కేంద్రంలోని మఠమాంజనేయ స్వామి భజన మండలి సభ్యుడైన కిషన్ ప్రసాద్ ఆదివారం ఉదయం మఠమాంజనేయ స్వామి ఆలయంలో జరిగిన హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే సోమవారం ఉదయం అతను మరణించాడనే వార్త తెలియడంతో భజన మండలి సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

## చేతబడి నేపంతో వృద్ధురాలు హత్య..



**కోదాడ,ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** మంత్రాలు చేస్తుందనే అనుమానంతో వృద్ధురాలిని హత్య చేసిన ఘటన అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. నడిగూడెం ఎస్సై జి అజయ్ కుమార్, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నడిగూడెం పోలిస్ స్టేషన్ పరిధిలోని త్రిపురవరం గ్రామానికి చెందిన కొమ్ము అలివేలమ్మ (70) భర్త నరసయ్య పశువులు కాపరిగా పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. అలివేలమ్మ మంత్రాలు వస్తాయనే అనుమానంతో గ్రామానికి చెందిన హుస్సేన్ మరో వ్యక్తితో కలసి అలివేలమ్మ మెడకు తాడును బిగించి హత్య చేసినట్లు మృతురాలి మనవడు సాయికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతురాలి కుమారుడు రాంబాబు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తుండగా కోడలు రాధ గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## బిజెపి బహిరంగ సభ...

**రాజస్థాన్ ముఖ్యమంత్రిగా రాక.**



**కోదాడ,ఏప్రిల్ 6(నినాదం న్యూస్):** నల్గొండ పార్లమెంట్ బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ నేడు మంగళవారం కోదాడలో జరిగే బహిరంగ సభకు హాజరుకానున్నట్లు ఆ పార్టీ నల్లగొండ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ బహిరంగ సభకు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.